ఆడుదాం ఆంధ్రాలో వృద్ధులు, మహిళలే...

వెలవెలబోయిన స్టేడియం గ్యాలరీలు ఆర్టీసీ బస్సులో తరలించినా... నిండని స్టేడియం...

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఆడుదాం ఆంధ్రా పేరిట గత కొన్ని రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా క్రీడ సంబరాలు నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వం ముంగిపు సభ ఫైనల్ పేరిట విశాఖలో పీఎం పాలేం ఏసీఏ - వీడీసీఏ క్రికెట్ స్టేడియంలో మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సభకు భారీ ఎత్తున జన సమీకరణ కోసం వైసీపీ నేతలకు, కార్యకర్తలకు టార్గెట్ ఇవ్వడంతో వార్డుకి 2 ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేశారు. జీవీఎంసీ యూసీడీ విభాగం ఆధ్వర్యంలో డ్వాక్రా సంఘాల మహిళలు ఈ సభకు ఖచ్చితంగా రావాలని లేదంటే రుణమాఫీ డబ్బులు పడవని ఆర్పీలు బెదిరింపులతో జన సమీకరణ చేపట్టారు. తీరా స్టేడియంలో ఆటలు, అరుపులు, కేకలు, జిగిల్ జిగిల్ లైట్లు, లేజర్ షోలు తమను ఎందుకు తీసుకువచ్చారని అనేకమంది మహిళలు వాదనలకు దిగారు. రాత్రి 7 గంటలు అవుతుందని, ఇంటిలో పిల్లలు, కుటుంబ సభ్యులు ఆలనా పాలన, వంట ఎవరు చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం సభ జరుగుతుండగానే అనేకమంది వెళ్లిపోయారు. స్టేడియంలో కింద వరుసలో ఉన్న గ్యాలరీలే పూర్తిగా నిండకపోవడం, పైన గ్యాలరీలన్నీ పూర్తిగా ఖాళీగా ఉండడంతో సీఎం అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. క్రీడల శాఖ ముఖ్య కార్యదర్శి ప్రద్యుమ్నపై తీవ్ర అసహనం వ్యక్తం చేసినట్లు తెలిసింది. స్టేడియంలో చుట్టూ పేరేడ్ వాహనంపై తిరిగి సీఎం అభివాదం చేస్తారని ఏర్పాటు చేసిన వాహనం అలంకారప్రాయంగా మారింది. గ్యాలరీలన్ని వెలవెల పోవడంతో సీఎం వేదిక నుంచి కిందకు వెళ్లిపోయారు. అనుకున్న సమయం కన్నా ముఖ్యమంత్రి అరగంట ముందే వేడుకను ముగించి వెళ్ళిపోయారు. బహుమతులు పొందిన క్రీడాకారులను సైతం వేదిక సమీపంలోకి అనుమతించకపోవడం, గ్యాలరీలో కూర్చోబెట్టడంతో వారిని వేదికపైకి ప్రకటించిన సమయంలో తీసుకురావడానికి నానా పాటలు పడాల్సి వచ్చింది. దీంతో జిల్లా కలెక్టర్ మల్లికార్జున పరుగులు తీశారు. వేదికపై మెమోంటోలు, చెక్కు ఫ్లెక్సీలు కలెక్టర్ అందించారు.

బస్సులు లేక అవస్థలు

మరోవైపు నగరంలో ఆర్టీసీ బస్సులు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలోని 100 పైగా ఆర్టీసీ బస్సులు, జీవీఎంసీలో 98 వార్డుల్లో మరో 200 బస్సులు ఆడుదాం ఆంధ్రా సభకు తరలించారని అంటున్నారు. ఇన్ని ఏర్పాట్లు చేసినా సరే స్టేడియంలో గ్యాలరీలు పూర్తిగా నిండలేదు. సభ ముగిసిన తర్వాత బస్సులు కోసం మహిళలకు గంటల తరబడి నిరీక్షణ తప్పలేదు. మరోవక్క ట్రాఫిక్ తీవ్రంగా జాతీయ రహదారిపై నిలిచింది. సీఎం జగన్ రాత్రి 8 గంటల సమయంలో రోడ్డు మార్గంలో ఎయిర్ పోర్టుకి వెళ్లడంతో పోలీసులు దాదాపు 30 నిమిషాలు ట్రాఫిక్‌ను నిలివివేశారు.

జనసేన పార్టీలో పలువురు చేరిక

విశాలాంధ్ర - మునగపాక: మునగపాక మండల జనసేన పార్టీ కార్యాలయంలో మండల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎలమంచి నియోజక వర్గ జనసేన పార్టీ ఇన్ఛార్జి సుందరపు విజయ్ కుమార్ హాజరయ్యారు. వైసిపి పార్టీ నుండి పలువురు జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదని ధ్వజమెత్తారు. అచ్యుతాపురం నుండి అనకాపల్లి రోడ్డు పరిస్థితి దారుణంగా ఉందని స్థానిక ఎమ్మెల్యే కన్నబాబు పట్టించుకోకుండా కాలయాపన చేశారని అన్నారు. నియోజవర్గంలో ప్రజలకు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని వచ్చే ఎన్నికల్లో జనసేన పార్టీ గెలుపునకు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం, ప్రధాన కార్యదర్శి కె.చంద్రమోహన్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏవి సత్యనారాయణ, జిల్లా సంయుక్త కార్యదర్శి ఆదారి శ్రీకాంత్, ఉపాధ్యక్షులు పాలిపీని రాము, ఎంపీటీసీ పాలిపీని శ్రీనివాసరావు, సూరిశెట్టి అప్పలనాయుడు, వీర మహిళా సరోజిని, దొడ్డి భాస్కరరావు, మండల కోశాధికారి ఎల్లపు సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

ఏపీఎండీసికి ఎంపికైన ఏయూ విద్యార్థులు

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపిఎండిసి) సంస్థలో ఉద్యోగాలకు ముగ్గురు ఏయూ విద్యార్థులు ఎంపికయ్యారు. ఏయూ ఎంహెచ్ఆర్ఎం కోర్సును చదువుతున్న ఎం.ఉషా రవి శ్రీ కిరణ్, ఎం.ఏ. సూకరాజు, ఎమ్మెస్సీ ఎన్విరాన్మెంట్ సైన్స్ కోర్సును చదువుతున్న కుంచె అపూర్వలు ఏపిఎండిసిలో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వీరికి వార్షిక వేతనంగా రూ.8.4 లక్షలు అందిస్తారు. ఈ సందర్భంగా ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను ఏయూ వీసీ ఆచార్య

పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో అభినందించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ప్లేస్మెంట్ ఆఫీసర్ వి.ఆర్ రెడ్డి, ఆచార్య జాలాది రవి, ఆచార్య అరుణ్ కుమార్, ఆర్ట్స్-కామర్స్ ప్లేస్మెంట్ ఆఫీసర్ పి.మోహన్ గణేష్ తదితరులు పాల్గొన్నారు. ప్రస్తుత విద్య సంవత్సరంలో ఇప్పటి వరకు 700 మందికిపైగా విద్యార్థులు ప్రాంగణ నియామకాలలో ఎంపికయ్యారని ప్లేస్మెంట్ ఆఫీసర్ వి.ఆర్ రెడ్డి తెలిపారు.

రైతులు ఈకేవైసీ చేయించుకోవాలి

విశాలాంధ్ర - ఆనందపురం: వ్యవసాయ కమిషనర్ కార్యాలయంలోని ప్రణాళిక విభా గంలోని వ్యవసాయ ఉప సంచాలకులు ఎం.జగ్గారావు అనందపురం మండలం లోని వేములవలస రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా గొట్టిపల్లి గ్రామంలోని ఈ పంట నమోదు చేసిన పంట సాగు వివరాలు తనిఖీ చేశారు. రైతు వేసిన పంట రకాలు, విస్తీర్ణం, ఈ పంట నమోదు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతీ రైతు ఈకేవైసీ చేయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ ఉప సంచాలకులు, భీమిలి సహాయ వ్యవసాయ సంచాలకులు బి.విజయ్ ప్రసాద్, ఆనందపురం వ్యవసాయ అధికారిణి సి.హెచ్.సంధ్య రత్న ప్రభ, స్థానిక వి.ఏ.ఏ లు, రైతులు పాల్గొన్నారు.

పులపర్తిలో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర - ఎలమంచిలి రూరల్: మండలంలోని పులపర్తి గ్రామంలో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ బోదెపు గోవింద్ మంగళవారం ప్రారంభించారు. అనంతరం వైద్య పరీక్షలు చేయించు కున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుంకర కొండబాబు, మండల పార్టీ కన్వీనర్ కొల్లి త్రినాథ్, కంటే శ్రీనివాస్‌రావు, మర్రి రాజు బాబు, ఎంపీడీఓ అప్పల నాయుడు, వైద్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఎంపీడీఓ రామచంద్రమూర్తికి ఘన సన్మానం

విశాలాంధ్ర - యస్.రాయవరం: ఇటీవల బదిలీ అయిన ఎంపీడీఓ ఎస్.రామచంద్ర మూర్తిని ఘనంగా సన్మానించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కోనసీమ అంబేద్కర్ జిల్లా రామచంద్రపురానికి బదిలీ అయిన రామచంద్ర మూర్తిని మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల అధికారులు ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బొలిశెట్టి గోవిందరావు, ఎంపీడీవో కే.సత్యనారాయణ మూర్తి, ఇన్‌చార్జ్ తహశీల్దార్ శ్యామ్, ఈవోపీఆర్డీ సత్యనారాయణ, మండల పరిషత్ ఏవో రమణ రాజు, మండల సర్వేయర్ త్రిమూర్తి పాల్గొన్నారు.

వైసీపీ హయాంలో నవ్యాంధ్ర సర్వనాశనం

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: టీడీపీ హయాంలో రెండంకెల వృద్ధితో దేశంలో అగ్రగామిగా ఉన్న నవ్యాంధ్రను నేటి పాలకులు నాలుగున్నరేళ్లలో సర్వ నాశనం చేశారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్ అన్నారు. గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ వడ్లపూడి నిర్వాసిత కాలనీలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. భస్మాసుర పాలనలో అన్ని వర్గాల ప్రజలు అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు గిట్టుబాటు ధరలు లేవని, మహిళా సాధికారత, భద్రత అటకెక్కిందని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు రాజన్ రాజు, జిల్లా నాయకులు కర్రి కన్నారావు, సీనియర్ నాయకులు ప్రగడ దానయ్య, సూరిబాబు, బొండా అప్పలనాయుడు, స్వర్ణపురి అప్పారావు, సత్యం, కర్రి సన్యాసిరావు, సుందరపు అప్పలరాజు, కర్రి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రూ.7కోట్ల 40లక్షలతో రోడ్డు పనులు ప్రారంభం

విశాలాంధ్ర - వి.మాడుగుల: మాడుగుల మోదకొండమ్మ కాలనీ నుంచి గొట్టివాడ రోడ్డు పనులను మంగళవారం మండల వైసిపి అధ్యక్షులు పెదబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు రూ.7.40కోట్లతో ఈ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారన్నారు. దీంతో నేడు ఈ పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ రోడ్డు నిర్మాణంతో ప్రజల కష్టాలు తీరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యడ్ల కళావతి, టౌన్ పార్టీ అధ్యక్షులు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, 16వ వార్డు మెంబర్ జవ్వాది వరహాలు, సత్తిబాబు రైతులు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఓడించడమే ప్రధాన లక్ష్యం

సీపీఐ అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ

విశాలాంధ్ర - పాడేరు: ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఆదివాసులకు, రాష్ట్ర ప్రజలకు మాయ మాటలు చెప్పి కొత్త కొత్త ఎత్తుగడలతో వస్తున్న బీజేపీ, వైసీపీలను ఓడించడమే ప్రధాన లక్ష్యంగా తీసుకొని ప్రజల ముందుకు వెళ్లాలని సీపీఐ అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ అన్నారు. గతంలో అరకు పార్లమెంటులో ఎంపీగా గెలుపొందిన కొత్తపల్లి గీత ఇప్పుడు బీజేపీతో జతకట్టి మళ్లీ ఎంపీ లేదా ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీకి సిద్ధపడుతున్నారని అన్నారు. గతంలో కొత్తపల్లి గీత నకిలీ కుల ధ్రువీకరణ పత్రాలతో ఒక ఆదివాసి మహిళగా చలామణి అవుతున్నారని అన్నారు. నకిలీ కుల ధ్రువీకరణ పత్రాలు రద్దు చేయాలని ఆదివాసి ప్రాంతంలో అనేక ఉద్యమాలు చేసిన సందర్భాలు కూడా ఉన్నాయన్నారు. వాటిని కొంతమంది బీజేపీ నాయకులు కూడా వ్యతిరేకించిన పరిస్థితి ఉందని, మళ్లీ అలాంటప్పుడు కొత్తపల్లి గీతకు ఎమ్మెల్యే టికెట్ లేదా ఎంపీ టికెట్ ఇవ్వడంపై బిజెపి వైఖరి ఆదివాసులకు స్పష్టం చేయాలని చేశారు. రానున్న ఎన్నికలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఓడించడమే ప్రధాన లక్ష్యంగా పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కూడ రాధాకృష్ణ, జల్లి రాజబాబు చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.

మృతి చెందిన పూర్ణ భార్గవి కుటుంబాన్ని ఆదుకోవాలి

గిరిజన సమాఖ్య కార్యదర్శి కూడా రాధాకృష్ణ డిమాండ్

విశాలాంధ్ర - పాడేరు: పాడేరు గురుకుల పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న కుంచ పూర్ణ భార్గవి గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిందని, ఆ కుటుంబాన్ని తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడా రాధాకృష్ణ డిమాండ్ చేశారు. పూర్ణ భార్గవి తన స్వగ్రామైన పెదబయలు మండలం గంపరాయి గ్రామం నుండి ఆరోగ్య పరిస్థితి మరింత విషమించడంతో పాడేరు జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిందని అన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులు అనారోగ్యంతో మృత్యువాత పడుతున్నా పట్టించుకోక పోవడం అన్యాయమన్నారు. కనీసం ఆశ్రమాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించడంలో కూడా విఫలమవుతుందన్నారు. ఆశ్రమ పాఠశాలలో మెనూ కూడా సక్రమంగా అమలు చేయడం లేదన్నారు. ఆశ్రమ పాఠశాలలో హెల్త్ అసిస్టెంట్లను తక్షణమే నియమించి విద్యార్థుల మరణాలు అరికట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో లక్ష్మణరావు, ఆమోస్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: జిల్లాలో వివిధ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులకు 26 వేలు కనీస వేతనం చెల్లించాలని కోరుతూ జిల్లా పంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ప్రధాన కార్యదర్శి గనిశెట్టి ఏసు దాసు, ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ వై.ఎన్.భద్రం, రెడ్డిపల్లి అప్పలరాజు అనకాపల్లి జిల్లా పంచాయతీ అధికారిణి శిరీష రాణికి వినతిపత్రం అందజేశారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడంతో అతి తక్కువ జీతంతో కుటుంబ పోషణ భారమై తీవ్ర సంక్షోభంలో ఉన్న వీరిని ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం వాగ్దానం చేసిన విధంగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి వీరందర్ని పర్మినెంట్ చేయాలని వారు కోరారు. జిల్లాలోని అనేక పంచాయతీల్లో బకాయి పడ్డ వేతనాలు చెల్లించాలని, అలాగే ప్రతినెల 1వ తేదీ కల్లా జీతాలు ఇచ్చేలా చూడాలని ఆమెను కోరారు. ఈ కార్యక్ర మంలో పంచాయతీ కారి ్మకులు, చెవిటినేస్తాలు, ఈశ్వర్‌రావు, పి.నాగేంద్ర, ఏ.నాగేశ్వరరావు, పి.జగ్గారావు పాల్గొన్నారు.

టీడీపీలో గ్రూపులు కలయిక

విశాలాంధ్ర - పాయకరావుపేట: పాయక రావుపేట నియోజకవర్గంలోని టీడీపీలో ఉన్న గ్రూపులను మాజీ మంత్రి గంటా శ్రీనివాస రావు సమక్షంలో కలిసిపోయారు. పాయక రావుపేటకు చెందిన నాయకులు గొర్రెల రాజబాబు, మజ్జూరి నారాయణరావులను సుమారు 10 నెలల క్రితం పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. అప్పటి నుంచి సస్పెండ్ అయిన వారు తాము పార్టీలోనే ఉన్నామంటూ పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. తిరిగి పార్టీలో జాయిన్ చేసుకోవాలని గంటా శ్రీనివాసరావు చుట్టూ తిరుగుతూ వచ్చారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఇక్కడ ఇన్‌చార్జిగా ఉన్న వంగలపూడి అనిత అభ్యర్థన మేరకు, సస్పెండ్ నేతల కోరిక మేరకు నక్కపల్లి మండలంలోని వంగలపూడి అనిత ఇంటి వద్ద గంటా శ్రీనివాసరావు సమక్షంలో వీరంతా చర్చలు జరిపారు. నాయకులు వారికి ఉన్న సమస్యలను గంటా శ్రీనివాసరావు, వంగలపూడి అనితకు వివరించారు. రానున్న ఎన్నికల్లో అందరూ కలిసి పనిచేయాలని నిర్ణయించారు.

అయితే వీరి మీద సస్పెండ్ వేటు తొలగలేదు. సస్పెండ్ ఎత్తివేయాలని వంగలపూడి అనిత పార్టీ అధిష్టానాన్ని కోరారు. సస్పెండ్ తొలగిన తర్వాత మాత్రమే పార్టీలో కలిసి తిరుగుతామని గొర్రెల రాజబాబు, మజ్జూరి నారాయణరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

గిరిజన హక్కులపై వైసీపీకి చిత్తశుద్ధి లేదు

విశాలాంధ్ర - జి.మాడుగుల: రాష్ట్ర ప్రభుత్వం గిరిజన చట్టాలను, హక్కులను తుంగలో తొక్కి గిరిజన వ్యవస్థను నిర్వీర్యం చేశారని అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గ ఆమ్ ఆద్మీ పార్టీ ఇన్‌చార్జ్ సోనారి గంగరాజు అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం జీవో నెంబర్ 3 రద్దు చేసినప్పుడు ఆమోదం తెలిపి గిరిజనులకు ద్రోహం చేసిందని విమర్శించారు. ఏడుగురు ఎస్టీ ఎమ్మెల్యేలు, ఒక పార్లమెంటు సభ్యురాలు, మిగతా ఎస్సీ కమిషన్ సభ్యులందరూ ఏమాత్రం నోరు మెదపకుండా ఆమోదం తెలపడంతో గిరిజనులకు ఎంతో నష్టం జరిగింది అన్నారు. ప్రతి ఒక్కరికి ప్రశ్నించే నైజం రావాలని గిరిజన హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ఆదివాసి పరిరక్షణ మహిళా అధ్యక్షురాలు మోస్య నానమ్మ, జిల్లా ఆదివాసి మహిళా పరిరక్షణ కార్యదర్శి రూడి రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పరామర్శ

విశాలాంధ్ర - చింతపల్లి: మండలంలోని మారుమూల గ్రామాలైన సంపంగిపుట్టు భీమనాపల్లి గ్రామాల సమీపంలో సోమవారం రాత్రి అదుపుతప్పి జీపు బోల్తా పడ్డ ఘటనలో మెరికల గ్రామానికి చెందిన జర్త చిన్నమ్మి, వంతల అప్పారావు మృతి చెందిన విషయం, అదే క్రమంలో ఆది, సోమవారాలలో వివిధ ప్రాంతాలలో చోటుచేసుకున్న ద్విచక్ర వాహన ప్రమాదాలలో సారీ పేటకు చెందిన ముక్కల సాయికుమార్, అంతర్ల గ్రామానికి చెందిన వేములపూడి వెంకటరావులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ మృతుల కుటుం బాలను పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి మంగళవారం పరామర్శించారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపి, ఆత్మస్థైర్యాన్ని నింపడంతో పాటు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమాలలో ఎంపీపీ అనూష దేవి, జెడ్పీటీసీ బాలయ్య, మండల అధ్యక్షుడు రవి, సర్పంచ్ పుష్పలత, జీకే వీధి మండల అధ్యక్షుడు లక్ష్మణ్, జీకే వీధి ఎంపీపీ కుమారి, ఎంపీటీసీలు ధార లక్ష్మి, జయ లక్ష్మి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ మీరా, కో ఆప్షన్ సభ్యులు నాజర్ వల్లి, కుదుము సారి వార్డు సభ్యుడు బోండా సింహాచలం పాల్గొన్నారు.

అప్పన్నను దర్శించుకున్న మంత్రి రోజా

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వారిని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి దర్శించు కున్నారు. వీరికి కార్యనిర్వహణాధికారి ఎస్.శ్రీనివాసమూర్తి, ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. తొలుత వీరు కప్ప స్తంభం ఆలింగనం చేసుకుని బేడా ప్రదక్షిణ చేశారు. స్వామివారికి తమ గోత్ర నామాలతో సంకల్పం చేయించారు. అనంతరం మంత్రి కొండపై ప్రసాద్ స్కీమ్ పనులను పర్యవేక్షించారు.

నాగోతి శివాజీకి టీడీపీ జెండా బహూకరణ

విశాలాంధ్ర - పీఎం పాలెం: భీమిలి నియోజకవర్గం టీడీపీ కార్యాలయంలో మంగళవారం భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు చేతుల మీదగా మన టిడిపి యాప్‌లో 30,000 పాయింట్లు, లెవెల్ 3 దాటిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం నుంచి తెలుగుదేశం జెండాను కోరాడ రాజబాబు చేతుల మీదగా టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతి శివాజీకి బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా నాగోతి శివాజీ చంద్రబాబునాయుడుకి, నారా లోకేష్‌కి, అచ్చెన్నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

రక్తహీనత నివారణపై అవగాహన

విశాలాంధ్ర - భీమిలి: ప్రపంచ రక్తహీనత అవగాహన దినం సందర్భంగా సంగివలసలో ఉన్న ఎన్నారై ఆస్పత్రి డా.ప్రతిమదేవి, డా.రామభద్రరాజు, డా.జగన్నాథ్ కార్తీక్ జి.తాళ్ళవలసలో ఉన్న బరోసా లిటిల్ హగ్స్ బాలల సంరక్షణ కేంద్రం పిల్లలకు రక్తహీనత నివారణపై అవగాహన కల్పించారు. పోషక పదార్థాలను తీసుకోవడం ద్వారా రక్తహీనతను అరికట్టవచ్చన్నారు.

16న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - మల్కాపురం: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును నిరసిస్తూ 16వ తేదీన చేపట్టే పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ పారిశ్రామిక ప్రాంతం పరిధిలోని పరిశ్రమల అఖిలపక్ష యూనియన్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. మంగళవారం స్థానిక డాక్ యార్డ్, షిప్ యార్డ్ మీదుగా హెచ్‌పీసీఎల్, కోరమండల్ వరకు ర్యాలీ సాగింది. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు, ఏఐటీయూసీ నేతలు కసిరెడ్డి సత్యనారాయణ, కాంగ్రేగుల సత్యాంజనేయ, స్టీల్ ప్లాంట్ రమణ, సీఐటీయూ కుమార్, కె.పెంటారావు, టీఎన్‌టీయూసీ నక్క లక్ష్మణరావు, కృష్ణ, పాతబాబు, బోగవెల్లి నాగభూషణం పాల్గొన్నారు.

కొర్రాలో వైద్య శిబిరం

విశాలాంధ్ర - డుంబ్రిగూడ: మండలంలోని కొర్రా పంచాయతీ కేంద్రంలో మంగళవారం ఫ్యామిలి ఫిజీషియన్ కార్యక్రమంతో ఇంటింటికి వైద్య సేవలను సిబ్బంది అందించారు. సాధారణ వ్యాధులు, జ్వరాలతో ఉన్న బాధితులకు రక్తపరీక్షలు నిర్వహించారు. వైద్యాధికారి రాంబాబు గర్భిణులు, బాలింతలకు ప్రత్యేక వైద్య సేవలను అందించారు. కాచి చల్లార్చిన నీటిని తీసుకుంటే వ్యాధులు దరిచేరవని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ రత్నమ్మ, హెచ్వి పద్మ, హెల్త్ అసిస్టెంట్ లోవరాజు, ఏఎన్ఎం సుశీల పాల్గొన్నారు.

ఘనంగా బాపనమ్మ అమ్మవారి పండగ

విశాలాంధ్ర - అచ్యుతాపురం: మత్స్యకార గ్రామమైన పూడిమడకలో వెలసియున్న శ్రీ బాపనమ్మ అమ్మవారి పండగ మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ వారు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నారు.

బాధితునికి ఆర్థికసాయం

విశాలాంధ్ర - కశింకోట: మండలంలోని తీడ గ్రామానికి చెందిన లగుడు వరహాల బాబు ఇటీవల ప్రమాదవశాత్తు ట్రాక్టర్‌పై నుండి పడడం వలన కాలు విరిగి మంచాన పడ్డాడు. దీంతో టీడీపీ విశాఖ జిల్లా మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్ వారి కుటుంబానికి పరామర్శించి 3000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ సహాయం చేసిన దాడి రత్నాకర్‌కు బాధిత కుటుంబం కృతజ్ఞతలు తెలిపింది.

వైవీ సుబ్బారెడ్డికి అభినందనలు

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యులుగా ఎంపికై నామినేషన్ దాఖలు చేసిన పార్టీ ఉత్తరాంధ్ర ప్రాంతీయ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డిని మంగళవారం ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అరబీరు సుభద్ర కలిసి అభినందనలు తెలిపారు. విశాఖపట్నం వచ్చిన ఆయ నను సుభద్ర మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు.

PASSPORT MISSING

I, **NAKKA RAVI PRASAD**, s/o Late Nakka Narasimha Murthy, D.No.64-5-2/4, Ramnagar, Sriharipuram, Malkapuram, Visakhapatnam-530011. I was travelling by auto from sriharipuram to malkapuram on 10-12-2023 that day i lost my passport **(H8857824)**. If anyone found please **contact 9160982913.**

ముఖ్యమంత్రికి ఘన స్వాగతం

విశాలాంధ్ర - గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ ఆడుదాం ఆంధ్ర రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ ముగింపు వేడుకల సందర్భంగా విశాఖ చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డికి విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. మంగళవారం సాయంత్రం 05.15 గం.లకు ప్రత్యేక విమానంలో విశాఖ విమానాశ్రయానికి చేరుకున్న ముఖ్యమంత్రికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలునాయుడు, రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, పార్లమెంట్ సభ్యులు ఎం.వి.వి. సత్యనారాయణ, బి.వి.సత్యవతి, గొడ్డేటి మాధవి, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జెడ్.పి ఛైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర, డిసిసిబి చెర్మన్ కోలా గురువులు, జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున, విశాఖ రేంజ్ డిఐజి విశాల్ గున్ని, అడిషనల్ ఎస్పి లక్ష్మి నారాయణ తదితరులు ముఖమంత్రికి పుష్ప గుచ్చాలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం 05.27 గం.లకు విమానా శ్రయం నుండి ప్రత్యేక హెలికాప్టర్‌లో బయలుదేరి సాయంత్రం 05.35 గం.లకు మధురవాడ ఐటి హిల్ నెం.3 వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు ముఖ్యమంత్రి చేరుకున్నారు.

బాలికలు చదువుపై శ్రద్ధ చూపాలి

విశాలాంధ్ర - హుకుంపేట : బాలికలు బాల్య వివాహాలపై మొగ్గుచూపకుండా చదువుల పట్ల శ్రద్ధ కలిగించేటట్టు తల్లిదండ్రులు బాలికలకు అవగాహన కల్పించాలని ఎంపీడీవో వెంకటరావు పేర్కొన్నారు. స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం వద్ద మంగళవారం ఆడ పిల్లను కాపాడుదాం ఆడపిల్లను చదవనిద్దాం అనే కార్యక్రమం నిర్వహించి బాల్యవివాహాలపై అవగాహన చేపట్టారు. బాలికలు చిన్న వయస్సులో పెళ్లి చేస్తు మానసిక ఎదుగుదల లేక అనారోగ్యం పాలవుతారని తెలిపారు. చిన్న వయస్సులో పెళ్లి చేయటం మూలంగానే బరువు తక్కువ ఉన్న పిల్లలు, అనాగ్యోవంతమైన పిల్లలు పుట్టి కొన్ని రోజులకు మృతి చెందుతున్నారని దీనిని తల్లిదండ్రులు, బాలికలు గుర్తించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ సతీష్, ఐసీడీఎస్ సీడీపీవో బాలచంద్రమణిదేవి, పీహెచ్‌సీ డాక్టర్ గాయత్రి, ఆర్ఐ సీతాదేవి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, మహిళ పోలీసులు, అంగన్వాడి వర్కర్స్, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి చెకుముకి పోటీల్లో వీనస్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - వి.మాడుగుల: రాష్ట్ర స్థాయిలో జరిగిన చెకుముకి పోటీల్లో మాడుగుల వీనస్ విద్యార్థులు తృతీయ స్థానం సాధించారు. ఈ నెల 10, 11 తేదీల్లో పల్నాడు జిల్లా యడ్లపాడు గ్రామంలో నారాయణ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలలో మాడుగుల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి బహుమతిని అందుకున్నారు. మాడుగుల మండలంలో టి.హేమణ్యా, కె.రక్షిత ఆర్.హేమశ్రీ, కె.శ్యామలత చదువుతున్న విద్యార్థులు వీనస్ కోచింగ్ ఇన్స్టిట్యూట్‌లో కరస్పాండెంట్ తాళపురెడ్డి నాగచంద్ర ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. వీరు గత నెలలో జరిగిన చెకుముకి జిల్లా స్థాయిలో మొదటి స్థానం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఐదు రౌండ్లతో కూడిన స్థాయి పోటీలలో రాష్ట్రంలో ఉన్న 26 జిల్లాల నుంచి 52 టీములతో 156 మంది విద్యార్థులు పాల్గొనగా మాడుగుల మండలం నుంచి వెళ్లిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి తృతీయ స్థానాన్ని సాధించారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రెసిడెంట్ డాక్టర్ ఎం.గేయానంద్, ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు, ఇస్రో సైంటిస్ట్ పి.జగదీష్, చంద్రరెడ్డి, హెడ్ ఆఫ్ ఎన్విరాన్మెంట్ సైన్స్ ఏవివిఎస్. స్వామి చేతుల మీదుగా బహుమతి, ప్రశంసాపత్రాలను అందించారు.

గంగవరంలో పశువిజ్ఞాన బడి

విశాలాంధ్ర - గంగవరం: మండల కేంద్రమైన గంగవరంలో పశు వైద్యశాఖ ఆధ్వర్యంలో పశు విజ్ఞాన బడి కార్యక్రమం నిర్వహించారు. పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ అహ్మద్ షరీఫ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతులందరూ పశుసంపద భీమా చేయించు కోవాలన్నారు. మేలు జాతి పశువుకు 30 వేల రూపాయలు బీమా పొందేందుకు రైతు 384 రూపాయలు కట్టాల్సి ఉంటుందన్నారు. మూడు సంవత్సరాల పాటు భీమా అమలులో ఉంటుందన్నారు. నాటు గేదెలు, ఆవులకు 15 వేల రూపాయలు బీమా పొందేందుకు ఒక్కో జీవానికి 192 కట్టాల్సి ఉంటుందన్నారు. గొర్రెలు, మేకలకు 6000 రూపాయలు బీమా పొందేందుకు ఒక్కో జీవానికి 36 రూపాయలు కట్టాల్సి ఉంటుందని ఇది ఒక ఏడాది పాటు వర్తిస్తుందన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్తు అధ్యక్షులు పల్లాల కృష్ణారెడ్డి, పశు వైద్య శస్త్ర చికిత్సకులు జి.రెక్కీ రా, లైవ్ స్టాక్ అసిస్టెంట్ రాజు, పశు వైద్య సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

వైసీపీ పాలన క్రీడారంగానికి స్వర్ణయుగంలాంటిది

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నో సంస్కరణలు చోటు చేసుకున్నాయని, క్రీడా రంగానికి పెద్దపీట వేస్తూ అమోఘమైన నిర్ణయాలు తీసుకున్నారని రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసులు, పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజా పేర్కొన్నారు. ఆయన పాలనాకాలం క్రీడారంగానికి స్వర్ణయుగంలాంటిదని ఆమె అభివర్ణించారు. ఆంధ్రా యూనివర్శిటీ క్రీడా మైదానంలో మంగళవారం జరిగిన ఆడుదాం - ఆంధ్ర రాష్ట్ర స్థాయి కబడ్డీ ఫైనల్ మ్యాచ్‌ను తిలకించేందుకు విచ్చేసిన మంత్రి ఫైనల్ జట్టుతో కాసేపు కబడ్డీ ఆడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడా రంగ అభివృద్ధికి తీసుకున్న చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, సినీ నటుడు జోగినాయుడు, శాప్, క్రీడాప్రాధికార సంస్థ అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

పది, ఇంటర్, ఏపీపీఎస్సీ పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: త్వరలో జరగబోయే 10వ తరగతి, ఇంటర్మీడియట్, ఏపీపీఎస్సీ పరీక్షలు నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ఈ విషయాలపై రెవెన్యూ, విద్యా, పోలీసు తదితర శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ. మార్చి 18వ తేదీ నుండి 27వ తేదీ వరకు పది పరీక్షలు ఉదయం గం 9:30 నిల నుండి మధ్యాహ్నం గం 12.45 ని.ల వరకు జరుగుతాయని, ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి 1వ తేదీ నుండి మార్చి 20వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 9-00 ని. ల నుండి మధ్యాహ్నం గం. 12-00ల వరకు జరుగుతాయని చెప్పారు. అంతేకాకుండా ఓపెన్ స్కూల్ పరీక్షలు, ఏపీపీఎస్సీ పరీక్షలు కూడా జరుగుతాయన్నారు. వివిధ శాఖల సమన్వయంతో ఎటువంటి లోటుపాటులు లేకుండా పరీక్షలన్నీ ప్రశాంతంగా నిర్వహించాలన్నారు. పరీక్షా కేంద్రాలలో విద్యుత్తు, తాగునీరు, పారిశుధ్యం మొదలైన మౌలిక వసతులన్నీ పూర్తిగా ఉండాలన్నారు. ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి పనులన్నీ నియమిత కాలంలో ఖచ్చితంగా జరిగేలా చూడాలన్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రంలోనికి వెళ్లే ముందు క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. సెల్ ఫోన్ ఇతర ఎలక్ట్రికల్ డిజిటల్ స్మార్ట్ పరికరాలు పరీక్ష హాల్లోనికి అనుమతించ రాదన్నారు. సమయపాలన కచ్చితంగా అమలు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ప్రాథమిక చికిత్స ఓ ఆర్ ఎస్ గ్లూకోస్ మొదలైనవి అందుబాటులో ఉంచాలని చెప్పారు. పరీక్షా కేంద్రాల ప్రాంతంలో ప్రశ్న పత్రాలు ఆన్సర్ పత్రాలను కట్టుదిట్టమైన భద్రతలో ఉంచాలని పోస్ట్ ద్వారా ఆ రోజే పంపించాలన్నారు. అధికారులు సూచించిన చెక్ లిస్ట్ అనుసరించి అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తప్పు చేసిన వారు ఎవరైనా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. రెవిన్యూ పోలీస్ విద్యాశాఖ అధికారులతో స్క్వాడ్లను ఏర్పాటు చేయాలన్నారు. డీఈవో వెంకట లక్ష్మమ్మ మాట్లాడుతూ. పదవ తరగతి పరీక్షలకు జిల్లాలో 108 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లాలో 397 పాఠశాలలకు సంబంధించిన 21, 259 మంది రెగ్యులర్ విద్యార్థులు 2324 మంది ప్రైవేటు విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లకు కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆర్ ఐ ఈ ఓ బి. సుజాత మాట్లాడుతూ ఇంటర్ పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలను చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో 38 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని, 14 పోలీసు స్టేషన్లలో ప్రశ్న పత్రాలు స్ట్రాంగ్ రూమ్ లు ఏర్పాటు చేశామని చెప్పారు. ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు 13,323 మంది విద్యార్థులు హాజరవుతుండగా వారిలో 1074 మంది జనరల్, 2619 మంది ఒకేషనల్ కోర్సు విద్యార్థులు. రెండవ సంవత్సరం 15,298 మంది విద్యార్థులు హాజరవుతుండగా వారిలో 1278 మంది జనరల్ ఒకేషనల్ కోర్సు విద్యార్థులు ఉన్నారని చెప్పారు. ఏపీ ఓపెన్ స్కూల్ ఎస్ ఎస్ సి పరీక్షలు మార్చి 18 నుండి 27 వరకు ఐదు కేంద్రాల్లో జరుగుతాయని 788 మంది హాజరవుతున్నారన్నారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సం.పరీక్షలు 11 కేంద్రాలలో మార్చి 18 నుండి 26వ తేదీ వరకు జరుగుతాయని 2205 మంది హాజరవుతున్నట్లు చెప్పారు. ప్రాక్టికల్ పరీక్షలు ఐదు కేంద్రాలలో మార్చి 30వ తేదీ నుండి ఏప్రిల్ 3 తేదీ వరకు జరుగుతాయని 991 మంది హాజరవుతున్నట్లు వివరించారు.

ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బి దయానిధి అనకాపల్లి డి.ఎస్.పి సుబ్బరాజు ఉప విద్యాధికారి రవిబాబు డిఇసి మెంబర్లు డి ఈ సి మెంబర్లు ఎం శ్రీనివాసరావు పి శిరీష రాణి పివిఎస్ మూర్తి జిల్లా బల్క్ మెంబర్ ఎం.మోహన్ రావు పోస్టల్ సూపరింటెండెంట్ సంజయ్ కుమార్ పండా ఆర్ టి సి మేనేజర్ కే.ఎస్. నారాయణ ఎస్ టి ఓ పి రాజేష్ టెలిఫోన్స్ జే టి ఓ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు వేద్దాం - ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఓటు వేద్దాం - ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేద్దాం అనే ప్రచార నినాదంతో ఈ నెల 25 నుండి రాష్ట్ర స్థాయి కళాజాత నిర్వహిస్తున్నట్లు సిటీజన్స్ ఫర్ డెమోక్రసీ సంయుక్త కార్యదర్శి వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి తెలిపారు. మంగళవారం పౌర గ్రంథాలయంలో జరిగిన మీడియా సమావేశంలో హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం రాజనీతి శాస్త్ర ఆచార్యులు ప్రొ. కొండవీటి చిన్నయసూరి, ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్త ఆంధ్ర విశ్వవిద్యాలయ పూర్వ ఆచార్యులు ప్రొ.. బోడేపూడి ప్రసాదరావు, ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయ పూర్వ వైస్ ఛాన్సలర్ ప్రొ.. నిరుపరాణి, సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంయుక్త కార్యదర్శి వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డిలు పాల్గొన్నారు. వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ ఓటర్లను చైతన్యం చేయటానికి ఫిబ్రవరి 25న రాష్ట్ర స్థాయి కళాజాతను విశాఖ పట్నం నుండి ప్రారంభిస్తున్నామని, మార్చి 8న కర్నూలులో ముగింపు కార్యక్రమాన్ని నిర్వహి స్తామని తెలిపారు. 10 మందితో కూడిన రాష్ట్ర స్థాయి కళా బృందం నృత్యనాటికలు, గేయాలు, జానపదాలు, గజల్స్‌తో 26 జిల్లాల జిల్లా కేంద్రాలలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహి స్తున్నామని తెలిపారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం రాజనీతి శాస్త్ర ఆచార్యులు పో.. కె.చిన్నయ సూరి మాట్లాడుతూ ఎన్నికల ఫలితాలను నిర్ణయించడంలో ప్రతి ఒక్క ఓటుకు నిర్ణాయక పాత్ర వుంటుందన్నారు. ప్రముఖ ఆర్థికవేత్త ప్రొ. బోడేపూడి ప్రసాదరావు మాట్లాడుతూ రాజకీయ నాయకులు ధనబలాన్ని, కండ బలాన్ని ఉపయోగించి ఓటర్లను ప్రభావితం చేయచూస్తు న్నారని, వారి ఎడల ఓటర్లు అప్ర మత్తమై వ్యవ హరించాలన్నారు. ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయ ప్రధమ వైస్ ఛాన్సలర్ .కె నిరుపరాణి మాట్లాడుతూ విద్యా అవకాశాలు పెరుగుతున్నాయని, దానితో పాటు సమాంతరంగా ఉద్యోగ అవకాశాలు పెరగక పోవడం వలన యువతలో నిరాశ, నిస్పృహలు పెరుగుతున్నాయని అన్నారు.

వివాహ వివరాల నమోదుకు పోలీసులు సహకరించాలి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: బాల్య వివాహాల నిర్మూలనకు రాష్ట్రంలో జరిగే ప్రతీ వివాహానికి సంబంధించిన వివరాలపై పూర్తి స్థాయిలో పరిశీలన జరిపి, పెళ్లికాక మునుపే అధికారులు సిబ్బంది, ఆయా గ్రామ, వార్డు సచివాలయాల్లో పక్కగా నమోదు జరిగేలా పోలీసు శాఖ సమన్వయంతో అన్ని శాఖలు సహాయ సహకారాలు అందించేలా రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఎస్సిపిసిఆర్) చైర్ పర్సన్ కేసలి అప్పారావు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వానికి వివిధ సిఫారసులు చేయనున్నట్టు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం తెలిపారు. జిల్లా స్త్రీ.శిశు సంక్షేమ శాఖ ప్రోజెక్ట్ డైరెక్టర్ అనంత లక్ష్మి అధ్యక్షతన పట్టణంలో గల పోలీసు గెస్ట్ హౌస్‌లో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా మంగళవారం అనకాపల్లి జిల్లా చైల్డ్ వెల్ఫేర్ పోలీసు అధికారులు, పోలీసు స్టేషన్ల హౌస్ ఆఫీసర్లకు బాల్య వివాహాలు నిలుపుదలలో పోలీసుల పాత్ర,ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ బాలల సంక్షేమ కార్యక్రమాలు,చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గొండు సీతారాం మాట్లాడుతూ 2022 జాతీయ ఆరోగ్య, కుటుంబ సర్వే 5 ను దేశవ్యాప్తంగా 707 జిల్లాల్లో నిర్వహించగా దీంట్లో ఉమ్మడి విశాఖ జిల్లా 223 ర్యాంకు కల్గి,జాతీయ స్థాయిలో 25.4 శాతం సగటు రేటులో ఉన్నట్టు ధ్రువీకరించిందని అన్నారు. దీనిని దృష్టిలో అన్ని ప్రభుత్వ శాఖలు వీటి నివారణకు సమరశంఖం పూరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పి.డి.కె.అనంత లక్ష్మి దిశ పోలీసు స్టేషన్ డిఎస్పి ఎం.ఉపేంద్రబాబు, జిల్లా ప్రొబేషనరీ అధికారి ఎం.శరత్ బాబు, ఉమ్మడి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు సూర్యనారాయణ, ఎన్‌హెచ్‌ఎం జిల్లా ప్రోగ్రాం మేనేజ్మెంట్ ఆఫీసర్ డాక్టర్ బి.లూసీ కార్డులియా పాల్గొన్నారు.

ఐటీడీఏ ద్వారా జాఫ్రాలు కొనుగోలుకు చర్యలు

విశాలాంధ్ర - రంపచోడవరం: ఏజెన్సీలోని జాఫ్రా రైతులు పండించిన జాఫ్రాలను ఐటీడీఏ ద్వారా కొనుగోలు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వారి చాంబర్లో వెలుగు, జీసిసి అధికారులతో వివిధ కంపెనీలకు సంబంధించిన ప్రతినిధులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఏజెన్సీలోని రైతులు పండించిన జాఫ్రా విత్తనాలను దళారుల దగ్గర గిరిజనులు మోసపోకుండా గిరిజన రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఐటీడీఏ ఏపీవో జనరల్ సి హెచ్ శ్రీనివాసరావు, సిసి డివిజనల్ మేనేజర్ జి. పార్వతీశ్వరరావు, వెలుగు ఏపిడి ఎ.శ్రీనివాసరావు, పిహెచ్‌ఓ చిట్టిబాబు, వెలుగు యాంకర్ పర్సన్ రామరాజు పాల్గొన్నారు.

సీలేరు యూనియన్‌లో చేరిన మాచ్‌ఖండ్ కార్మికులు

విశాలాంధ్ర - సీలేరు: ఆంధ్రా ఒడిశా రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా నిర్వహిస్తున్న మాచ్‌ఖండ్ జలవిద్యుత్ ప్రాజెక్టులో పని చేస్తున్న 11 మంది విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు యూనైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సీలేరు బ్రాంచ్ నాయకత్వ సమక్షంలో సిఐటియు బ్రాంచ్‌లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా మాచ్‌ఖండ్ విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు ఎం.రాజేంద్ర, జి.సల్మాన్‌రాజు మాట్లాడుతూ అప్పర్ సీలేరు బ్రాంచ్ నాయకత్వం ఎంతో నిబద్ధతతో, త్రికరణశుద్ధితో వ్యవహరిస్తున్న శైలి అనగా ఎన్నో ఏళ్ల నుండి కార్మికుల శ్రేయస్సు కోసం అలుపెరగని పోరాటాలు చేస్తుందన్నారు. యూనియన్ బ్రాంచ్ ప్రెసిడెంట్ బి.లక్ష్మణరావు, బ్రాంచ్ సెక్రటరీ టి.విష్ణుకుమార్ మాట్లాడుతూ కార్మిక హక్కుల సాధనే మా ధ్యేయమన్నారు.

టీడీపీ రెబల్ అభ్యర్థి అబ్రహంను గెలిపించాలి

విశాలాంధ్ర - హుకుంపేట: మండలంలో గల రావ పంచాయితీలో టిడిపి రెబల్ అభ్యర్థి అబ్రహంకు మద్దతు ప్రకటిస్తూ తెలుగు యువత అధ్యక్షుడు వల్టాసింగ్ కామేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం ప్రచారం నిర్వహించారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో అబ్రహం గెలుపునకు తమ వంతు సహాయ సహకారం ఆయనకి ఉంటుందని మా ఓట్లన్నీ అబ్రహంకే వేస్తామని అన్నారు. తండ్రిని కోల్పోయిన తనయులు తండ్రి యొక్క ఆశయ సాధన కోసం ప్రజా సమస్యల మీద పోరాడుతున్న అబ్రహంకు మా మద్దతు ఉంటుందని అన్నారు. గిరిజన ప్రాంతం అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తున్న ఆయన వెంటే మేమంతా ఉంటూ ఆయన గెలుపు కొరకే ప్రయత్నం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అప్పలనా యుడు, మండల నాయకులు వెంక టేష్,సంతోష్, అప్పలస్వామి, చంద రావు, మల్లేష్, చిట్టి బాబు, వార్డ్ మెంబర్స్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా ఐద్వా మహాసభలు విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - పెందుర్తి : ఈనెల 22, 23, 24 తేదీలలో విశాఖలో జరిగే ఐద్వా ఆల్ ఇండియా మహాసభలు విజయవంతం చేయాలని పెందుర్తి జోన్ కార్యదర్శి లక్ష్మీ మహిళలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు విరాట్ నగర్ లో మంగళవారం గోడ పత్రికను ఆమె ఆవిష్కరించారు ఈ సందర్భంగా లక్ష్మీ మీడియాతో మాట్లాడుతూ బిజెపి వైకాపా ప్రభుత్వంలో మహిళలపై దాడులు విపరీతంగా పెరిగాయని అన్నారు కఠినమైన శిక్షలు లేకపోవడంతో క్రైమ్ రేటు ఏమాత్రం కూడా తగ్గలేదని పేర్కొన్నారు మహిళా దినోత్సవం నాడు మాత్రం ప్రజా ప్రతినిధులు ఊకదంపుడు ప్రసంగాలు తప్ప చట్టాలు మాత్రం పటిష్టంగా అమలు చేయడంలో విఫలం చెందుతున్నారని అన్నారు ఈ మహాసభల్లో మహిళలపై జరుగుతున్న దాడులు గురించి చర్చిస్తామని పేర్కొన్నారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఇప్పటికే సభ్యత్వాలకు మంచి స్పందన వస్తుందని తెలియజేశారు.

పోలింగ్ స్టేషన్‌ల పరిశీలన

విశాలాంధ్ర - మాకవరపాలెం : మండలంలో వజ్రగడ, గంగవరం, కొండలగ్రహారం లచ్చన్నపాలెం పంచాయతీలలో ఓటర్ పోలింగ్ స్టేషన్‌ను తహసీల్దార్ మురళీమోహన్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలో పదకొండు పోలింగ్ స్టేషన్ లను పరిశీలించి అక్కడ బి ఎల్ ఓ లకు పోలింగ్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీటీ శంకరావు, వి ఆర్ ఓ లు, బి ఎల్ ఓ లు పాల్గొన్నారు.

మంగంపాడులో మాక్ పోలింగ్

విశాలాంధ్ర - రంపచోడవరం: ఓటు వేసే విధానం, ఓటు హక్కు వినియోగంపై బొడ్డగండి పంచాయితీలో మంగంపాడు గ్రామంలో ప్రజలకు మాక్ పోలింగ్ నిర్వహించి తద్వారా ఓటర్లకు అవగాహన కల్పించారు. వై.రామవరం తహశీల్దార్ నాగరాజు, డొంకరాయి ఎస్సై శివ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. మొదట డొంకరాయి, మంగంపాడులో ఉన్న పోలింగ్ బూత్‌లను సందర్శించారు.

వైవీకి బెహరా స్వాగతం

విశాలాంధ్ర - గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఉత్తరాంధ్ర జిల్లాలు ఇన్చార్జి వైవి సుబ్బారెడ్డికి బెహరా భాస్కరరావు ఘనంగా స్వాగతం పలికారు. గన్నవరం నుండి ఇండిగో విమానంలో విశాఖ విమానాశ్రయం చేరుకున్న ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్చార్జి డాక్టర్ వైవి సుబ్బారెడ్డి రాజ్యసభ అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత మొదటిసారి విశాఖకు వచ్చిన ఆయనకు బెహరా భాస్కరరావు పుష్ప గుచ్ఛాన్ని అందించి దుశ్శాలువతో కప్పి ఘన స్వాగతం పలికారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - జీకేవీధి: తమ సమస్యలు పరిష్కరించాలని జీకేవీధి మండల మధ్యాహ్న భోజన కార్మికులు కోరారు. మంగళవారం పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరికి వినతిపత్రం అందజేశారు. అనంతరం కార్మికులు మాట్లాడుతూ జీకేవీధి మండల పరిధిలో గల ఎంపీపీ పాఠశాలలో పనిచేసిన మధ్యాహ్న భోజన కార్మికులకు శ్రమకు సరిపడ వేతనం అందించటం లేదన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు కె.కుమారి, వి.చిన్నతల్లి, కె.లక్ష్మమ్మ, వి.కమల, ఎం.రంభ, కె.విజయకుమారిలు పాల్గొన్నారు.

15న సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - వి.ఆర్.పురం: అల్లూరి సీతారామరాజు జిల్లా మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 15న ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశం ఎంపీపీ కారం లక్ష్మి అధ్యక్షతన నిర్వహించనున్నట్టు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండల వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తగు సమాచారంతో హాజరు కావాలని కోరారు.

రాచపల్లిలో తాగునీటి బోరు ఏర్పాటు

విశాలాంధ్ర- మాకవరపాలెం: మాకవరపాలెం మండలం రాచపల్లి గ్రామంలో బి సి కాలనీ లో వైసీపీ నాయకులు, మాజీ డి సి సి సి బి డైరెక్టర్ పెట్ల భద్రాచలం తాగునీటి బోరును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల త్రాగునీరు కష్టాలు తీర్చాలనే ఉద్దేశంతో బోరు ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

ఆన్‌లైన్ గేమింగ్ పరిశ్రమ వల్ల జీఎస్టీ ఆదాయం పెరుగుదల

విశాలాంధ్ర - విశాఖ సిటీ: మధ్యంతర బడ్జెట్ తర్వాత, రెవెన్యూ సెక్రటరీ సంజయ్ మల్హోత్రా, సి.బి.ఐ.సి చైర్మన్ సంజయ్ కుమార్ అగర్వాల్, సిబిడిటి చైర్మన్ నితిన్ గుప్తా లు ప్రత్యక్ష, పరోక్ష పన్నులకు పరిశ్రమ ఎలా సహకరిస్తోంది అనే దాని గురించి మాట్లాడారు. అక్టోబర్ 2023 నుండి ఆన్‌లైన్ గేమింగ్ పరిశ్రమ నుండి జీ ఎస్ టీ వసూళ్లు ఆరు రెట్లు పెరిగాయని, వచ్చే ఏడాది నాటికి ఈ రంగం నుండి జీ ఎస్ టీ ద్వారా రూ. 14,000 కోట్లు వసూలు చేయాలని ప్రభుత్వం భావిస్తోందని వారు వెల్లడి చేశారు. అక్టోబరు 2023 నుండి ఆన్‌లైన్ గేమింగ్‌పై జీ ఎస్ టీ పై సరఫరా రేటు మరియు విలువకు సవరణలను సిఫార్సు చేసిన జీ ఎస్ టీ కౌన్సిల్ మరియు మంత్రుల బృందం యొక్క సుదీర్ఘ చర్చల నేపథ్యంలో పన్ను వసూళ్లు పెరిగాయని చెప్పారు.

గుండెపోటుతో మాజీ ఎంపీటీసీ మృతి

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం మండలం కుసులవాడ గ్రామ పంచాయతీకి చెందిన సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ శినగం గురునాధరావు సోమవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. ఎంపీటీసీ గురునాధరావు రాజకీయంగా అనేక సేవలు అందించారు. పార్థివ దేహాన్ని భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, కోరాడ రాజబాబు, విజయబాబు, బంక సత్యం, మజ్జి వెంకట్రావు, పాండ్రంకి శ్రీను, తదితర నాయకుల సందర్శించి సంతాపం తెలిపి ఆయన సేవలను కొనియాడి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

గంజాయితో ఇద్దరు యువకులు అరెస్టు

విశాలాంధ్ర - గొలుగొండ: కిలోన్నర గంజాయితో ఇద్దరు యువకులను అరెస్టు చేసినట్లు కృష్ణదేవిపేట ఎస్సై ఎం ఉపేంద్ర మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కృష్ణదేవి పేట పిహెచ్సి వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ దగ్గర తెలంగాణ రాష్ట్రాం బోపాలపల్లికి చెందిన బోల్ల అనిల్, బోనగిరి యుగంధర్ కాలినడకతో నడిచి వెళుతుండగా అనుమానం వచ్చి బ్యాగులను తనిఖీ గంజాయిని గుర్తించామని ఆయన అన్నారు. వారిద్దరిని అదుపులోకి తీసుకొని సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించినట్లు ఎస్సై ఉపేంద్ర తెలిపారు.



ఐసిఐసిఐ ప్రూ గోల్డ్ పెన్షన్ సేవింగ్స్ ప్రారంభం

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ ఐసిఐసిఐ ప్రూ గోల్డ్ పెన్షన్ సేవింగ్స్‌ను ప్రారంభించింది, ఇది పన్ను ప్రయోజనాలను అందించే పెన్షన్ ఉత్పత్తి, కస్టమర్‌లు క్రమబద్ధమైన రీతిలో పొదుపు చేయటానికి మరియు ఆర్థికంగా స్వతంత్ర రిటైర్డ్ జీవితాన్ని గడపడానికి కావలసిన రిటైర్‌మెంట్ కార్పస్‌ను రూపొందించడానికి ఇది వీలు కల్పిస్తుంది. వినియోగదారులు పెట్టిన పెట్టుబడికి భద్రత అందించటమే కాకుండా కాంప్లిమెంటరీ హెల్త్ చెకప్‌లు మరియు పాక్షిక ఉపసంహరణలను సైతం అందిస్తున్న భారతదేశపు మొట్టమొదటి ప్రోడక్ట్. ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ చీఫ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్ అమిత్ పాల్టా ఈ పథకం తాలూకా ప్రయోజనాలను వివరించారు.

పోలింగ్ బూత్‌లలో మౌలిక సదుపాయాలకు చర్యలు

విశాలాంధ్ర - రంపచోడవరం: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ బూత్‌లలో మౌలిక సదుపాయాలు పక్కాగా ఉండాలని రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్.ప్రశాంత్ కుమార్ సెక్టార్ అధికారులను, తహశీల్దార్లను ఆదేశించారు. మంగళవారం స్థానిక సబ్ కలెక్టర్ వారి కార్యాలయ సమావేశపు హాల్లో సమావేశం నిర్వహించి మాట్లాడారు. సబ్ కలెక్టర్ యస్. ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ రంపచోడవరం డివిజన్, చిత్తూరు డివిజన్లో మొత్తం 11 మండలాలలో త్వరలో జరగబోయే 53 రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఎలక్షన్ కమిషన్ వారి నిబంధన ప్రకారం అందరం పనిచేయాలని ఆయన అన్నారు. రంపచోడవరం నియోజకవర్గంలో 399 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ పోలింగ్ బూత్‌లలో నిబంధన ప్రకారం మౌలిక సదుపాయాలు పక్కాగా ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. వికలాంగులకు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఎన్నికల కమిషన్ నిబంధన ప్రకారం కొంతమేర వెసులుబాటు కల్పించే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో రంపచోడవరం తహశీల్దార్లు ఎ. కృష్ణకుమారి, చలపతిరావు, రమణారావు, సత్యనారాయణ, నాగమణి, డిప్యూటీ తహశీల్దారులు ఎన్.వి.వి.సత్యనారాయణ, బి.రాజు, సుబ్బారావు, శ్రీధర్, శివ, సీనియర్ అసిస్టెంట్లు టి.లక్ష్మణ్, ఇందిరా బాయ్ సెక్టార్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మీషో వినియోగదారులను మోసం చేస్తున్న వారిపై చర్యలు

విశాలాంధ్ర - విశాఖపట్నం : మీషో వినియోగదారులను మోసం చేస్తున్న వారిపైనా చర్యలు తీసుకుంటామని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. కొందరు మీషో బ్రాండ్ పేరుతో నకిలీ లాటరీ లెటర్లు సృష్టించి, ఉచితంగా కారుతో సహా ఆకర్షణీయమైన ఆఫర్ చేస్తున్నట్లు, వినియోగదారుల కష్టార్జితం దోచుకుంటున్న సంఘటనలు ఇటీవల చోటుచేసుకున్నాయన్నారు. తమ మోసపూరితమైన కార్యకలాపములు ద్వారా అమాయకులైన మీషో వినియోగదారులను మోసం చేస్తున్న వారిని కనుగొనుటకు మీషో సంస్థ పూర్తి స్థాయిలో విచారణ చేపట్టిందన్నారు. అలాటి మోసగాళ్ళ పైన మీషో రెండు ప్రాథమిక విచారణ నివేదికలు (ఎఫ్ ఐ ఆర్) కోల్ కతా మరియు రాంచీ నగరాలలో దాఖలు చేశామని, ఇతర రాష్ట్రాలలోని ప్రదేశాలలో కూడ మోసగాళ్ళను కనుగొనుటకు సోదాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. మీషో బ్రాండ్ పేరును వినియోగించి, నకిలీ వెబ్‌సైట్‌లను సృష్టించిన మోసగాళ్ళపై శాశ్వతమైన నిషేధాన్ని కోరుతూ, అటువంటి నకిలీ వెబ్‌సైట్‌లను వెంటనే డీయాక్టివేట్ చేయాలని డొమైన్ నేమ్ రిజిస్ట్రార్‌ను న్యాయస్థానం ఆదేశించటం జరిగిందన్నారు. మోసగాళ్ళపై తీవ్రమైన దర్యాప్తులను చేపట్టాలని, ఇలాటి వారికి చెందిన బ్యాంకు ఖాతాలను స్తంభింపజేయాలని, వారిపై శిక్షార్హమైన తగిన చర్యలను తీసుకోవలసినదిగా న్యాయస్థానం సైబర్ సెల్ వారిని ఆదేశించిందన్నారు. మీషో మా వినియోగదారులను రక్షించడానికి అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటుందని మీషో జనరల్ కౌన్సెల్ లోపాముద్ర రావు వివరించారు.

ఆడుదాం ఆంధ్రా ముగింపు పోటీలకు తరలిన నేతలు

విశాలాంధ్ర - మల్కాపురం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర అనే ఆటల పోటీలు రాష్ట్రంలో అన్ని జిల్లాలలో ఘనంగా నిర్వహించబడుతున్నాయి. ఈ ఆటల పోటీ ముగింపుకు విశాఖ నగరంలో మధురవాడలో గల గల వైయస్ రాజశేఖర్ రెడ్డి క్రికెట్ మైదానంలో ఈ ఆటల పోటీలు ముగింపు కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విచ్చేస్తున్న సందర్భంగా ఈ ఆటల పోటీలు తిలకించేందుకు పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం 60 వ వార్డు నుంచి నగర వైకాపా ప్రధాన కార్యదర్శి సరగడం పత్తిరావు ఆధ్వర్యంలో మంగళవారం అశోక్ నగర్ ప్రాంతవాసులు కార్యకర్తలు బస్సులో బయలుదేరి వెళ్లడం జరిగింది. పత్తి రావు జెండా ఊపి బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా పత్తి రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు సంక్షేమ పథకాలతో పాటు క్రీడాకారులల్లో మరింత ఉత్సాహాన్ని నింపడంతో పాటు క్రీడల్లో మరింత రాణింపుగా ఉండేందుకు ఇటువంటి కార్యక్రమాలు మరింత దోహదపడతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు ఆడారి హరీష్, మండల క్లస్టర్ అధ్యక్షులు అంగ రాంప్రసాద్, ఆడారి రామకోటి, కామాక్షి, సుబ్బలక్ష్మి, ఆర్ వెంకట్రావు, కే శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బేటి బచావో.. బేటి పడావో కార్యక్రమం బాలికలకు వరం

విశాలాంధ్ర - చింతపల్లి :- బేటి బచావో.. బేటి పడావో కార్యక్రమం బాలికలకు వరమని ఎంపీడీవో సాయిబాబు అన్నారు. జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం బేటి బచావో.. బేటి పడావో కార్యక్రమాన్ని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఐసిడిఎస్ సిడిపిఓ జివి రమణ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో బాల్యవివాహాలు, విహహ వ్యవస్థ లపై అవగాహన కలిగించే ఈ కార్యక్రమానికి ఎంపీడీవో సాయిబాబు, అన్ని మతాలకు చెందిన ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థినిలకు బాల్య వివాహాలు, వివాహ వ్యవస్థ పై అవగాహన కల్పించారు. సమాజాన్ని ప్రభావితం చేయగల నీటి పిల్లలే బావి తరాలకు భవిష్యత్తు నిర్దేశకులన్నారు. యుక్త వయసులో పిల్లల ఆలోచనలు విద్యపై, తాము నిర్ణయించుకున్న భవిష్యత్తు కార్య చరణ పై మాత్రమే ఉండాలి తప్ప ఇతర ఆలోచనల వైపు పెట్టరాదన్నారు. ప్రతి ఒక్కరికి ఒక గోల్ ఉండాలన్నారు. దాన్ని సాధించేందుకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన విధంగా బాలికలకు 21, బాలురకు 25 సంవత్సరాలు వయస్సు వచ్చే వరకు వివాహానికి దూరంగా ఉండాలని సూచించారు. ప్రతి బిడ్డ చక్కగా చదువుకొని లోకజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తద్వారా వివాహ వ్యవస్థ బలపడుతుందని చెప్పారు. బాల్య వివాహాల నిర్మూలనకు ఉపయోగపడేటి జీవో నెంబర్ 31, 39 ల గూర్చి చర్చించారు. బాల్య వివాహాలు ఆపడం లో ఎదురయ్యే అవరోధాలు,వాటిని ఎదుర్కోవడానికి అవలంభించే పద్ధతుల గూర్చి విద్యార్థులకు విశదీ కరించారు. ఈ కార్యక్రమంలో హిందూ వివాహ వ్యవస్థ గురించి వై సాయి పంతులు, క్రిస్టియన్ వివాహ వ్యవస్థ గురించి గసాడి శ్యాంసన్ రాంబాబు, ముస్లిం వివాహ వ్యవస్థ గురించి గౌహరున్నీసా, బాల్యవివాహాల వాటిపై తీసుకునే చర్యలపై మహిళ సంరక్షకురాలు వి రమణమ్మ లు మాట్లాడారు. ఈ సందర్భంగా ఎం పి డీ ఓ సాయి బాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధాని మోదీ గారి ఆలోచనతో బేటి బచావో.. బేటి పడావో అనే కార్యక్రమాన్ని రూపొందించి, నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇటువంటి కార్యక్రమాలతో విద్యార్థినిలలో సత్ప్రవర్తనతో పాటు మంచి విద్యాభివృద్ధికి అనుకూలంగా ఉండేందుకు ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందన్నారు. ఆడపిల్లలను చదివించడం వలన వారు కూడా కుటుంబ వ్యవస్థ తో పాటు అన్ని రంగాలలో రాణించేందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు గౌరీ, సత్యవతి, విజయ కుమారి, గౌహరున్నీసా, అంగన్వాడి కార్యకర్తలు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఫలసాయ పంటలపై అవగాహన

విశాలాంధ్ర - రంపచోడవరం: సేంద్రియ ఎరువులు వాడకం ద్వారా ఫలసాయ పంటలల్లో అధిక దిగుబడులు సాధించవచ్చునని పందిరి మామిడి వ్యవసాయ విశ్వ విద్యాలయం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రాజేంద్రప్రసాద్ అన్నారు. మంగళవారం మండలంలోని ముసురు మిల్లి పంచాయతీ తామర పల్లిలో జరిగిన కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ జీడిమామిడి మరియు మామిడి తోటల్లో అధిక దిగుబడులు సాధించుటకు పూత, పిందె దశలో తీసుకోవలసిన చర్యల గురించి వివరించారు. డాక్టర్ వెంగయ్య మాట్లాడుతూ గిరిజన యువత ఉపాధి కోసం తాటికల్లు ద్వారా తాటి నీర, తాటి బెల్లం తయారీ గురించి వివరించడం జరిగిందిఎంపీటీసీ మాట్లాడుతూ రైతులకు ప్రతి పంటల సమస్యలు తెలుసుకోవడానికి పంచాయతీలో రైతు భరోసా కేంద్రం ఏర్పాటు ప్రతి రైతుకు ఉపయోగపడేలా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసి రైతులకు అండగా నిలుస్తుందని వైస్సార్సీపీ పార్టీ ఎప్పుడూ రైతులకు అండగా ఉండే ప్రభుత్వం అని చెప్పారు. జీడిమామిడి రైతులకు మందులు ఇచ్చి రైతు భరోసా కేంద్రానికి స్ప్రేయర్ కూడా ఇస్తున్నారని ప్రతి రైతు ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు భరోసా కమిటీ చైర్మన్ అబ్బులు, అసిస్టెంట్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

వీధిలైట్లు సమస్య పరిష్కరించాలి

విశాలాంధ్ర - చింతూరు: మండలం లోని గొందిగూడెం గ్రామంలో వీధిలైట్లు వెంటనే ఏర్పాటు చేయాలని సీపీఎం నాయకులు బొర్రా వెంకటేశ్వర్లు, శ్రీనివాస్,పల్లపు వెంకట్ డిమాండ్ చేశారు. పాలకులు,అధికారులు ప్రజాసమస్యలు మరిచారని అన్నారు.ఓట్ల దాటిన తర్వాత బోడి మల్లయ్య అన్నట్లు, గెలిచిన తర్వాత ప్రజల వైపు గ్రామాల వైపు చూసే పరిస్థితి లేదని అన్నారు.నిధులు ఉండి లైట్లు వేయకుంటే సర్పంచుల లోపం,నిధులు ఇవ్వకపోతే ప్రభుత్వ లోపం ,ప్రభుత్వం నుండి నిధులు రాబట్టేందుకు ప్రజాప్రతినిధులు చేస్తున్న ప్రయత్నం ప్రజలకు గ్రామసభ పెట్టి వివరించాలని డిమాండ్ చేశారు. జమా లెక్కలు ప్రజలకు వివరించకుండా పారదర్శకత గా ఉండడం లేదని అన్నారు. సీపీఎం ప్రజాప్రతినిధులు ఉన్నచోట ప్రజలకు జవాబుదారీగా ఉన్నారని అన్నారు. సీపీఎం ప్రజాప్రతినిధుల వల్లే మండలం లో అభివృద్ధి జరిగిందని ప్రస్తుతం వైసీపీ పాలనలో ఎక్కడ వేసినగొంగలి అక్కడే ఉన్నదని అన్నారు. మౌలిక సదుపాయాలు పరిష్కరించ క పోతే ప్రజలే తగిన చెపుతారని అన్నారు. ఈ కార్యక్రమం లో పొడియం లక్ష్మణ్,దూబి లక్ష్మణ్, బేటి పాపారావు,ఆరెల రమేష్,ఐంధం రమేష్, ఆరెల సారయ్య పాల్గొన్నారు.

రాష్ట్రంలో పదివేల దేవాలయాల్లో దూపదీపాలకు నిధులు

దేవాదాయ శాఖ మంత్రి కొట్టు

విశాలాంధ్ర - పెందుర్తి: రాష్ట్ర వ్యాప్తంగా 10 వేల దేవాలయాల్లో దూపదీప నైవేద్యాలకు నిధులు విడుదల చేస్తున్నట్లు దేవాదాయ శాఖ మంత్రి కొట్టుసత్యనారాయణ తెలిపారు. ఉత్తరాంధ్ర తిరుపతిగా భాసిల్లుతున్న పెందుర్తి వేంకటాద్రిపైకి రోడ్డు నిర్మాణానికి కోటి నిధులు మంజూరు చేసిన మంత్రి మంగళవారం ఉదయం స్థానిక ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్‌తో కలిసి పనులకు శంఖుస్థాపన చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో హిందు ధర్మం పెంపొందించే దేవాలయాల అభివృద్ధికి ముఖ్యమంత్రి శ్రద్ధతీసుకుంటున్నారని పేర్కొన్నారు. పురాతన ఆలయాల అభివృద్ధితో పాటు నూతనంగా నిర్మిస్తున్న ఆలయాల అభివృద్ధికి పాటుపడుతున్నట్లు తెలిపారు. పంచగ్రామాల భూసమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. అలాగే కాలక్షేపం ఆలయంలో చోటు చేసుకుంటున్న క్షుద్రపూజల సమస్యపై దర్యాప్తు చేస్తామని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే అదీప్ రాజ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని పెందుర్తి నియోజకవర్గం ప్రజలకు మంత్రి పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే అదీప్ రాజ్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర తిరుపతిగా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న వేంకటాద్రి ప్రగతిలో భాగస్వామిని కావడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. వేంకటాద్రికి విచ్చేసిన మంత్రికి పేర్ల కుంభంతో స్వాగతం పలికిన ఆలయ ప్రధానార్చకులు మోర్తా రామానుచార్యులు ఆలయ విశిష్టను మంత్రికి వివరించారు. రెండు ఘాట్ రోడ్లు, పుష్కరిణి నిర్మాణ పనులు చురుగ్గా జరుగుతున్నాయని దాతలు స్వచ్ఛందంగా వేంకటాద్రికి నిధులు ఇస్తున్నారని వెల్లడించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఎం.ఎస్. రాజు, ఈఓ. నీలిమ, వైసిపి నాయకులు మెంట్ మహేష్, గొర్లె రామునాయుడు, దాడి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన కుష్టు వ్యాధి నివారణోత్సవాలు

విశాలాంధ్ర - పద్మనాభం: పద్మనాభం మండలంలో గత నెల 30వ తేదీ నుంచి ఫిబ్రవరి 13వ తేదీ వరకు జరిగిన కుష్టు వ్యాధి నివారణ, తీసుకోవలసిన జాగ్రత్తలపై జరిగిన నివారణోత్సవాలు మంగళవారంతో ముగిశాయి. రేవిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల పద్మనాభం హెల్త్ వెల్నెస్ సెంటర్ నందు కుష్టు వ్యాధి బారిన పడి అంగవైకల్యం గల రోగులకు విశాఖపట్నం జిల్లా లెప్రసి ఎయిడ్స్, టీబీ నివారణ కార్యక్రమాల పారా మెడికల్ అధికారి కే వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరై రోగులకు అల్పాహారము, పాదరక్షకులు స్పెషల్ మెడికల్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు ఎల్‌ఈపీఆర్‌ఏ సొసైటీ వారు అందించగా, రోగులు రవాణా ఖర్చులు కొరకు డిపిఎంఓ డిప్యూటీ పారామెడికల్ అధికారి జే భీమేశ్వరరావు సొంతంగా దాతల దగ్గర నుంచి స్వీకరించిన విరాళాలు రోగులు ప్రయాణ ఖర్చులు నిమిత్తం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రేవిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వి హెచ్ ని లేప్రసి నోడల్ ఆఫీసర్ పి సతీష్ కుమార్, డిపిఎంఓ. రామకృష్ణ ,ఎల్ఈపీ లెప్రసీ సొసైటీ ఫిజియోథెరపిస్ట్ అఖిల, ఆర్ఐసిహెచ్ ఎంఆ ప్రాజెక్ట్ డిసిఓ గురుమూర్తి రెడ్డి ,స్థానిక ఎం ని హెచ్ వి సి హెచ్ ఓ, ఆశా కార్యకర్తలు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్ విజేతలను అభినందించిన ఆకాష్ యాజమాన్యం

విశాలాంధ్ర -విశాఖ సిటీ: ప్రస్తుతం విడుదలైన జేఈఈ మెయిన్స్ 2024 ఫలితాలలో విశాఖకు చెందిన ఐదుగురు ఆకాష్ విద్యార్థులు 99 శాతానికి పైగా మార్కులు సాధించిన వారిని స్థానిక అకాడమిక్ విభాగం ఘనంగా సత్కరించింది. మంగళవారం ఉదయం ద్వారకా నగర్ ఆకాష్ కేంద్రంలో మేళతాళాలతో విద్యార్థులను అభినందించారు. తమ సంస్థకు చెందిన రిషికేశర్ తెలుగు రాష్ట్రాల నుంచి 300 / 300 మార్కులు సాధించి శత శాతం ఫలితంతో ఉన్నతంగా నిలిచాడని ఆకాష్ విద్యాసంస్థల రీజనల్ హెడ్ ప్రకటించారు. విశాఖ సెంటర్ నుంచి సిద్ధార్థ పటేల్ 99. 89 శాతం, సాయి హర్షిత్ 99.63 శాతం, వెంకట యనిస్ 99. 36 శాతం, సౌమ్య మిశ్ర 99.33 శాతం, ఎర్ర రెడ్డి చైతన్య 99 98.1 శాతం ఫలితాలు సాధించి విశాఖకు వన్నె తెచ్చారని వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆకాష్ బైజూస్ డిప్యూటీ డైరెక్టర్ జామి ఆర్ వి ఎస్ నారాయణమూర్తి, సీనియర్ అసిస్టెంట్ డైరెక్టర్ రాజేష్, అసిస్టెంట్ డైరెక్టర్ ఈశ్వర ప్రసాద్, బ్రాంచ్ హెడ్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని ఇంటింటికి తీసుకెళ్లాలి

విశాలాంధ్ర - పెందుర్తి: ఉత్తరాంధ్రలో కాంగ్రెస్ పార్టీని ఇంటింటికి తీసుకెళ్లి మరింత బలోపేతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర పరిశీలకుడు మాణిక్యం ఠాకూర్ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. విశాఖ నగరం, పెందుర్తి నియోజకవర్గం, సుజాతనగర్ లో ఉత్తరాంధ్ర కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం మంగళవారం మధ్యాహ్నం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాణిక్యం ఠాకూర్, ఏఐసిసి నాయకులు గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం రానుందని ధీమా వ్యక్తం చేసారు. ఈ నేపధ్యంలో పార్టీ శ్రేణులందరూ కష్టపడి పని చేయాలని ఉద్బోధించారు. కార్యక్రమంలో ఏఐసిసి నాయకులు రామయ్యపన్, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డు శ్రీనివాసరావు, విశాఖ జిల్లా అధ్యక్షులు గొంప గోవింద్, పార్టీ నాయకులు ఆడారి రమేష్ కుమార్, శరగడం నరసింహమూర్తి, వంతల సుబ్బారావు ,పేడాడ రమేష్ వేణువాకర్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి షేక్ షఫీ ఉల్లా, లక్ష్మోజి ఆప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌పిఓటి నిర్వాసితులకు నష్టపరిహారం పంపిణీ

విశాలాంధ్ర - రాంబిల్లి: తీర ప్రాంత మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి తాను చేసిన కృషి ఫలించిందని ఎలమంచిలి ఎమ్మెల్యే ఉప్పలపాటి వెంకట రమణ మూర్తి రాజు అన్నారు. మంగళవారం రాంబిల్లి మండలం కొత్తపట్నం గ్రామంలో మత్స్యకారులకు నష్టపరిహారం పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో జరుగుతున్న నావెల్ బేస్ నిర్మాణ పనులకు 150 రోజులపాటు నిలుపుదల చేసి మత్స్యకారులు చేసిన పోరాటం ఫలించిందని అన్నారు. మత్స్యకారుల కోరిక న్యాయపరమైంది కావడం వల్ల ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం అందజేస్తున్నామన్నారు. మూడు తీర గ్రామాలకు చెందిన 2211 మంది మత్స్యకారులకు సుమారు 33 కోట్ల రూపాయలు ప్రభుత్వం నష్టపరిహారంగా అందజేసే ఏర్పాటు చేశారన్నారు. ఈ సందర్భంగా పలువురికి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే కన్నబాబును మత్స్యకారులు సాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార వర్మ, శ్రీను బాబు రాజు, నాయకులు కార్యకర్తలు లబ్దిదారులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్‌లో ఉమ్మడి విశాఖ జిల్లాకు 6 పతకాలు

విశాలాంధ్ర - హుకుంపేట: రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో ఉమ్మడి విశాఖ జిల్లాకు 6 పతకాలు వచ్చాయని కోచ్ లు నండదొర రామారావు , హుస్సేనులు తెలిపారు. ఈనెల 10,11, తేదీలలో మన్యం జిల్లా పార్వ తీపురం లో జరిగిన రాష్ట్రస్థాయి బాక్సింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో 30 కేజీల విభాగంలో అరకువేలి స్పోర్ట్స్ స్కూల్లో చదువుతున్న స్థానిక మండలం బంగారు గరువు గ్రామానికి చెందిన వరలక్ష్మి యువరాజు బంగారు పతకం సాధించగా, కొయ్యూరు మండలానికి చెందిన 65 కేజీల విభాగంలో మర్రి శ్రీను సిల్వర్ పతకం సాధించగా, కొత్త పాడేరు గ్రామానికి చెందిన గణేష్ 60 కేజీల విభాగంలో బంగారు పతకం సాధించగా, 50 కేజీల విభాగంలో భరత సిల్వర్ మెడల్ సాధించగా 80 కేజీల మరియు 60 కేజీలు విభాగంలో హరికృష్ణకు గోల్డ్ మెడల్ అరవిందుకు సిల్వర్ మెడల్ సాధించారని తెలిపారు. ఈ సంద ర్భంగా కోచ్ రామారావు మాట్లాడుతూ ఈ విద్యార్థులు ఎంతో ప్రతిభ కనపరిచారని అన్నారు. మరింత శిక్షణ పొందే విధంగా కష్టపడాలని అన్నారు. ఈ సందర్భంగా కోచ్ ఆత్మ రక్షణ కోసం తన ప్రాణాన్ని ఎలా కాపాడుకోవాలో శిక్షణ ఇస్తామని ఆయన తెలిపారు.

22 కేజీల గంజాయి పట్టివేత

విశాలాంధ్ర - చింతూరు: చింతూరు సర్కిల్ మోతుగూడెం పోలీసు స్టేషన్ ఎదురుగా వున్న చెక్ పోస్ట్ వద్ద మంగళవారం 22 కేజీల గంజాయిని తరలిస్తున్న వారిని ఎస్సై గోపాలరావు తన సిబ్బందితో పట్టుకున్నారు. రెండు బైకులపై 20 కేజీలతో గంజాయి తరలిస్తున్న నెల్లూరుకి చెందిన షేక్ వసీం, షేక్ సుభాని, సూలిపోగు లక్ష్మి సాయి వెంకటేశ్ లను మరో కేసులో కారులో 2 కేజీల గంజాయిని గుంటూరుకు తరలిస్తున్న జిన్నబత్తిన భరత్ సింగవల్లి, చరణ్ మేడికొండలు, విజయ్ కుమార్ షేక్ మస్తాన్‌లను అరెస్ట్ చేసామన్నారు. దీని విలువ సుమారు లక్ష పదివేల వరకు ఉంటుందన్నారు.

లోకేష్ శంఖారావం సభ విజయవంతం చేయండి

విశాలాంధ్ర - కోటవురట్ల: పాయకరావుపేట నియోజకవర్గం లో ఈ నెల 21న నారా లోకేష్ పాల్గొనే శంఖారావం సభను విజయవంతం చేయాలని తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సభ ఏర్పాటుకు సంబంధించి రెండు స్థలాలను ఎంపిక చేసి వాటిని మంగళవారం ఆమె పరిశీలించారు. ఎస్.రాయవరం మండలం పెద్దగుమ్ములూరు వద్ద ఉన్న స్థలాన్ని కోటవురట్ల మండలం కైలాసపట్నం మెట్రిపల్లె వద్ద ఉన్న రెడ్డి గారి స్థలాన్ని పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో ఈ నెల 21న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శంఖారావం సభ ఉన్నందున సభ ఏర్పాటుకు సంబంధించిన స్థలాన్ని పరిశీలించడం జరుగుతుందన్నారు. ఆమె వెంట లాలం కాశినాయుడు, జానకి శ్రీనివాసరావు, వినోద్ రాజు, అబద్దం, తిరుమలరావు, బాబ్జి, ప్రకాష్, కోటి, శ్రీను తెదేపా నాయకులు ఉన్నారు.

శ్రీ చైతన్య స్కూల్లో స్పోర్ట్స్ మీట్

విశాలాంధ్ర - పాయకరావుపేట: పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్లో నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ అందరినీ ఆకట్టుకుంది. పాఠశాలల విఐపిఎం సురేష్ నిర్వహణలో ఆర్.ఐ.గోపీనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆత్యాపాత్య అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.జాబెజ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో ఆరోగ్యం లభిస్తుందని, మానసిక ఉల్లాసము, ఉత్సాహము కలుగుతుందని తెలిపారు. చదువుతోపాటు సంస్కృతి, సాంప్రదాయాలు నేర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమములో ప్రిన్సిపాల్ మాణిక్యాలరావు, అకాడమిక్ కోఆర్డినేటర్ వెంకటరమణ, విజయ్, లోవేష్, వేణి ప్రియ, కల్యన, గౌరీ, వి.ఈ.టి లు గణేష్, రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - దేవీపట్నం: రాబోయే సార్వత్రిక ఎన్నికలపై దేవీపట్నం పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించారు. రంపచోడవరం ఏఎస్పీ హడపూడి జగదీష్ వేణు వెంకటేశ్వర రావు ఆదేశాలు తో జరిగిన ఈ కార్యక్రమంలో అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రశాంతం ఎన్నికలు జరగాలని అందరు ప్రభుత్వ యంత్రాంగానికి పోలీసు వారికి సహకారం అందించాలని కోరారు. స్టేషన్ ఎస్సై కే వి నాగార్జున ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

మార్చి 1న ప్రభాస్ ఆంధ్ర సాహిత్యంపై సదస్సు

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఆంధ్ర యూనివర్సిటీ (ట్రాన్స్ డిసిప్లినరీ రీసెర్చ్ హబ్, ఆస్ట్రేలియా తెలుగుమల్లి సంయుక్త ఆధ్వర్యంలో తెలుగు, హిందీ, ఇంగ్లీషు భాషల్లో ప్రవాసాంధ్ర సాహిత్యం అనే అంశంపై రెండురోజుల అంతర్జాతీయ సదస్సు టి.ఎల్.ఎన్ సభా హాల్లో మార్చి 1, 2 వతేదీలలో నిర్వహిస్తున్నారు. దాని బ్రోచర్ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి డి ప్రసాద్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎమ్. జేమ్స్ స్టీఫెన్, రెక్టార్ ఆచార్య కె.సమత తదితరులు పాల్గొన్నారు.

స్పీకర్ సీతారాంకు ఘన స్వాగతం

విశాలాంధ్ర - పెందుర్తి: విశాఖ పర్యటనకు వచ్చిన అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం, ఉత్తరాంధ్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణలకు వైసిపి నగర అధికార ప్రతినిధి యతిరాజుల నాగేశ్వరరావు ఘన స్వాగతం పలికారు. విజయవాడ నుండి విశాఖ విమానాశ్రయానికి వచ్చిన నాయకులకు నాగేశ్వరరావు స్వాగతం పలికి శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావుతో పాటు జీవిఎంసి 94 వార్డుకు చెందిన పలువురు వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

మెరుగైన వైద్యం పొంది త్వరగా కోలుకోవాలి

విశాలాంధ్ర - చింతపల్లి :- అనారోగ్యంతో బాధపడుతూ స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జనస్వరం పాత్రికేయుడు గబ్బాడ నాగేశ్వరరావు ను స్థానిక ఎంపీపీ కోరాబు అనూష దేవి, మాజీ ఎంపీపీ కవడం మచ్చమ్మలు మంగళవారం ఆసుపత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించడంతో పాటు ఎటువంటి ఇబ్బంది లేకుండా పాత్రికేయుడు నాగేశ్వరరావు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

అధైర్య పడవద్దు.. అండగా ఉంటా

విశాలాంధ్ర - చింతపల్లి :- మండలంలోని కుడుముసారి పంచాయతీ సంపంగి పుట్టు, భీమునిపల్లి గ్రామాల సరిహద్దులో సోమవారం చోటు చేసుకున్న జీపు బోల్తా గతంలో మృతి చెందిన మెరకల గ్రామానికి చెందిన అప్పారావు, జర్ర చిన్నమ్మి మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న వైకాపా పాడేరు నియోజకవర్గం సమన్వయకర్త మత్స్యరాస విశ్వేశ్వర రాజు మంగళవారం చింతపల్లి చేరుకొని స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి మరణించిన కుటుంబ సభ్యులను పరామర్శించి దహన సంస్కారాలు నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు. ఈ సంఘటనలో గాయపడి పాడేరు జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను అక్కడికి వెళ్లి దుర్ఘటనపై ఆరా తీశారు. వైద్యులతో మాట్లాడి ఎవరికీ ఎటువంటి ఇబ్బంది కలగకుండా మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ అనూష దేవి, జెడ్పీటీసీ బాలయ్య, మాజీ ఎంపీపీ బాబురావు, జికె వీధి మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్, బలవం సర్పంచ్ రమేష్ నాయుడు, కుడుముసారి సర్పంచ్ సత్యుడు బోండా సింహాచలం, వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.